జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 15 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 5

## బిజిగిర్ షరీఫ్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో షబే-బరాత్ వేడుకలు



2 లో...

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే... రాష్ట్రాభివృద్ధి



- బడుగు బలహీన వర్గాల రైతాంగ మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాల కల్పించాం
- గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రకాల నష్టం
- మొదటి ప్రాధాన్యత ఓటువేసి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి
- జగిత్యాల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి:*
బడుగు బలహీన వర్గాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా శుక్రవారం జగిత్యాలలోని పొన్నాల గార్డెన్లో పట్టభద్రులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు పై పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ లు మాట్లాడుతూ

మిగతా 2 లో...



## ఎమ్మెల్యే ఎన్నికల్లో నాకోసం ఎలా అయితే కష్టపడ్డారో...

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2 లో..





- ఫుడ్ సేఫ్టీ అధికారుల చర్యలు శూన్యం
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రెస్టారెంట్లు, హోటల్స్, బేకరీలు

# ఆమ్లెట్లో బొద్దింక

*జగిత్యాల్ టౌన్,ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి)*
జగిత్యాల పట్టణంలోని బస్టాండ్ సమీపం లో ఉన్న రాజా డీలక్స్ బార్ అండ్ రెస్టారెంట్ లో ఆమ్లెట్లో బొద్దింక అవయవాలు రావడం జరిగింది. వివరాల్లోకెళ్తే గురువారం రోజున బార్ లో ఒక వ్యక్తి తినడానికి ఆమ్లెట్ చెప్పగా వారు తినడానికి తీసుకువచ్చిన పదార్థం ఆమ్లెట్ ను తీసుకొని చూస్తే అందులో ఒక బొద్దింక అవయవం కనిపించడంతో కస్టమర్ కంగుతిన్నాడు. బొద్దింక ఫోటోను తీసుకొని వారు వెంటనే రెస్టారెంట్ కౌంటర్ లో ఉన్న యాజమాన్యం వాళ్ళని ప్రశ్నించగా రెస్టారెంట్ మేనేజర్ స్పందిస్తూ మీరు ఉన్న ప్రాంతాల్లో కీటకాలు ఎక్కువగా ఉన్నాయి. అవే పడి ఉండవచ్చు అని నిర్లక్ష్య సమాధానం చెప్పాడు అప్పుడు అప్పుడు ఆ వ్యక్తి ఆగ్రహంతో మీ పరిసరాలు అపరిశుభ్రంగా ఉంచడం మూలంగా ఇలా జరిగి ఉండవచ్చు అని సమాధానం

మిగతా 2 లో...

## ఎమ్మెల్యే ఎన్నికల్లో నాకోసం ఎలా అయితే కష్టపడ్డారో

–ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:**

ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డి కోసం మనందరం కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా శుక్రవారం రోజున ధర్మపురి పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో పట్టభద్రులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు పై పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి మన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని,ఎమ్మెల్సీ పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,ధర్మపురి నియోజకవర్గ పట్టబద్రులు కాంగ్రెస్ పార్టీ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,మన ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలం లోపే దాదాపు 56 వేల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించింది.మన రేవంత్ రెడ్డి ,మన కాంగ్రెస్ ప్రభుత్వమని,కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండే ప్రభుత్వమని,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఇంటింటికి గడపగడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి మన ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని,ఎమ్మెల్యే ఎన్నికల్లో నాకోసం ఎలా అయితే కష్టపడ్డారో అదే విధంగా ఈరోజు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం మనందరం కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను నాయకులను కోరుతున్నామని,నరేందర్ రెడ్డి అంటే ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి విద్యా పట్ల ఉద్యోగాల పట్ల అనుభవం ఉన్న వ్యక్తి అని,కరీంనగర్ అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రులు అందరూ మీ మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డి కి వేసి వారిని భారీ మేజారిటీతో గెలిపించాలని కోరుతున్నానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## బిజిగిర్ షరీఫ్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో షబే-బరాత్ వేడుకలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని ముస్లింల పవిత్ర మాసమైన షాబాన్ సందర్భంగా జామే మస్జిద్, హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ రహమతుల్లాహ్ అలై దర్గాలో గురువారం రాత్రి భక్తి పారవశ్యంతో ముస్లిం సోదరులు షబేబరాత్ వేడుకలు జరుపుకున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మానవులందరి భవిష్యత్తుకు షబ్ ఎ–బరాత్ రాత్రి మార్గనిర్దేశనం చేస్తాడని ముస్లింల విశ్వాసం, ఈరోజు అల్లాహ్ తన భక్తుల 'రిజక్ (జీవనోపాధి)ని తదుపరి సంవత్సరానికి నిర్ణయిస్తాడని . రాబోయే ఏడాదికి ఎవరు ఏమి సాధిస్తారు? ఎవరికి ఎంత జీవనోపాధి లభిస్తుంది? ఇలా ప్రతి ముస్లిం యొక్క విధిరాత ఈరాత్రి నిర్ణయించబడుతుందని.అల్లాహ్ అందరి పాపాలు క్షమించడమే కాకుండా, ఏడాది పొడవునా చేయవలసిన కార్యాలను కూడా తన సేవకులలో ప్రతి ఒక్కరికీ పంచిపెడతాడని .ప్రతి వ్యక్తి ఏడాదిలో చేసిన పాప పుణ్యాల లెక్కలు కూడా ఈ రాత్రికి అల్లాహ్ ఎదుట ప్రవేశపెట్టబడుతాయని ప్రతి ముస్లింల విశ్వాసం. షబ్ ఎ–బరాత్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధ నలు చేసి. పవిత్ర ఖురాన్ ను పఠించి మానవ జాతి శ్రేయస్సు కోసం దువా చేశారు. జామే మస్జిద్ లో మత గురువులు మౌలానా నియాజ్ రజా, మౌ లానా యాసీన్, మరియు ఖాజా పాషా, అల్లాహ్ సందేశాలను, ఖురాన్ లోని సూక్తులను వివరించారు. ప్రత్యే క నమాజు చదివించినారు గురువా రం రోజు రాత్రంతా ముస్లింలు జా గారం చేస్తూ మసీదుల్లో నమాజులు ఆచరించారు. దర్గాలోని హజ్రత్ స య్యద్ ఇంకుషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్య ద్ ముర్తుజాషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లాహ్ ఆలై సమాధులకు దర్శించుకునీ చాదర్లు సమర్పించారు ఈ వేడుకల్లో జమ్మికుంట మం డలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్య ద్. అంకుషావలి దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు గౌసుద్దీన్, జలీల్, ఇమ్రాన్ హుస్సేన్, ,అల్తాఫ్ ఇమ్రాన్, తాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రాష్ట్రాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి...)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే దాదాపు 56 వేల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందన్నారు. గత 10 ఏళ్ల బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగాలు కల్పించిన పాపాన పోలేదని విమర్శించారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ గడపగడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి మన ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు వివరించి పట్టభద్రుల ఓట్లు అడగాలని సూచించారు. గత ఎన్నికల్లో ఎలా కష్టపడ్డారో అదే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం మనందరం కష్టపడి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను, నాయకులను వారు కోరారు.




ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రతిష్టను ఇనుమడింపజేయడానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నా గెలుపు నాంది కావాలనిచెబుతూ , మొదటి ప్రాధాన్యత ఓటు వేసినన్ను ఎమ్మెల్సీగా గెలిపించాలని పట్టభద్రులను నరేందర్ రెడ్డి కోరారు. నేను జగిత్యాల జిల్లా వాసిని అంటూ జగిత్యాల జిల్లాకు చెందిన జీవన్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని అలాగే ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ జగిత్యాల జిల్లా వాసులకే వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ నరేందర్ రెడ్డి కోరారు. జగిత్యాల పేరును తాను నిలబెడుతానని స్పష్టం చేశారు. విద్యా హాబ్ గా మారుస్తానని, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల కోసం కృషి చేస్తానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నరేందర్ రెడ్డి విజయం సాధిస్తారని తెలిసిన ప్రతిపక్షాలు ఎలాగైనా నన్ను ఓడించాలని లక్ష్యం పెట్టుకుని సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారం చేస్తున్నారని దీన్ని పూర్తిగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపర్తి విజయలక్షి దేవేందర్ రెడ్డి, కొత్త మోహన్,గాజంగి నందయ్యా, మహంకాళి రాజన్న, బండ శంకర్, గాజుల రాజేందర్, అల్లాల రమేష్ రావు,దుర్గయ్య, నక్క జీవన్,జున్ను రాజేందర్, మాసర్తి రమేష్, మన్సుర్,బీరం రాజేష్,నేహాల్, పరీక్షిత్ రెడ్డి, స్వామిరెడ్డి, ముఖేష్ ఖన్నా,చిట్ల అంజన్న, పుప్పాల అశోక్, ధర రమేష్, బెత్తపు లక్ష్మణ్, తాండ్ర సురేందర్, బొల్లి శేఖర్, పిప్పరి అనిత, గోపు మాధవి, చిట్ల లత, హనుమండ్ల జయశ్రీ, సుభాష్, జితేందర్, రాంచంద్రారెడ్డి,గోళ్ళ తిరుపతి, అంకతి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్లెట్లో బొద్దింక అవయవాలు

(మొదటి పేజీ తరువాయి...)

వారికి తెలియపరిచారు. ఇలాంటి పదార్థాలను మాకు ఇవ్వడం మూలంగా ఎవరు మాకు ఆరోగ్యపరమైన సమస్యలు వస్తే ఎవరు జవాబు దారి అని ప్రశ్నించగా అలాగే మరల ఆ వ్యక్తి ఆగ్రహం వ్యక్తం చేసిన సదరు వ్యక్తి మున్సిపల్ ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందించగా వారు ఫోన్ లిఫ్ట్ చేయకుండా ఉండి తర్వాత వారు వాట్సప్ కాల్ చేసి సమాచారాన్ని తీసుకోవడం జరిగింది. వారు చెప్పిన సమాచారం ప్రకారం వారు మేము శుక్రవారం రోజున వచ్చి శాంపిల్ తీసుకొని సీజ్ చేస్తామని చెప్పారు ఆ వ్యక్తి మా ప్రతినిధి నీ సంప్రదించి కానీ ఇప్పటివరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అని మా ప్రతినిధికి చెప్పగా ఈ విషయంపై మా ప్రతినిధి ఫుడ్ ఇన్స్పెక్టర్ ని ఫోన్లో సంప్రదించగా వారు ఫోన్ లిఫ్ట్ చేయలేదు రెస్టారెంట్ వారు వినియోగదారులకు శుభ్రమైన ఆహారాన్ని అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇలా ప్రజల ఆరోగ్యాలతో,




ప్రాణాలతో చెలగాటమాడుతున్న రెస్టారెంట్లపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోగలరు అని ప్రజలు కోరుతున్నారు.ఫుడ్ సేఫ్టీ అధికారు లకు సమాచారం ఇచ్చిన ఏదో నామ మాత్రం గానే వారి తనిఖీలు చేస్తున్నారు అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇలా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హోటల్స్,రెస్టారెంట్లు, బేకరీల మీద ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేస్తూ వారికి పెనాల్టీలు విధిస్తున్న ,మరల వారు ఓపెన్ చేస్తున్నారు కానీ వారికి పెనాల్టీలు విధిస్తూ వారి మీద ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదు ఇది చూస్తే అర్థమవుతుంది అధికారుల పనితీరు ఎలా ఉందో. మొన్నటికి మొన్న బైపాస్ రోడ్డులో గల స్మార్ట్ పాయింట్ లో కాలం చెల్లిన వస్తువులను వినియోగదారులకు అంటగడుతున్నారని ఫుడ్ సేఫ్టీ అధికారులకు తెలుపగా వారు నామమాత్రంగానే తనిఖీలు చేసి వెళ్లారు ఇప్పటివరకు వాళ్ళు తనిఖీలు చేసిన సమాచారాన్ని కూడా మా ప్రతినిధికి ఇవ్వలేదు. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిద్ర నుంచి మేలుకుంటారో లేదో అనేది వేచి చూడాలి.

# పోస్ట్ ఆఫీస్ చట్టం 2023 వెనక్కి తీసుకునేంతవరకు నిరంతర పోరాటం

*జమ్మికుంట, ఫిబ్రవరి14, ( ప్రజాజ్యోతి ):*



పోస్టల్ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయం మేరకు శుక్రవారం హుజురాబాద్ ప్రధాన తపాల కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అఖిలభారత తపాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉకంటి మహేందర్ మాట్లాడుతూ తపాల శాఖలో ప్రవేశపెడుతున్న నూతన సంస్కరణల వల్ల తపాల వ్యవస్థ నిర్వీర్యం కాబోతుందని ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు.. పోస్ట్ ఆఫీస్ చట్టం 2023 ప్రకారం తపాల శాఖలో తీసుకుంటున్న నూతన సంస్కరణల ద్వారా ప్రవేశపెడుతున్న ఇంటిగ్రేటెడ్ డెలివరీ సెంటర్ ల ద్వారా పోస్ట్ మెన్ స్టాఫ్ తగ్గిపోతుందని మెకానైజ్డ్ డెలివరీ సిస్టం ద్వారా పోస్ట్ మెన్ ఉద్యోగులకు భద్రత లేనటువంటి విధానాన్ని ప్రవేశపెట్టి రోడ్డు మైలేజీ కిలోమీటర్ కు 98 పైసలు చెల్లించి వారిని తీవ్ర ఒత్తిడికి గురిచేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఈ మధ్య ప్రవేశపెట్టిన యూనిఫైడ్ పెన్షన్ సిస్టంను వ్యతిరేకిస్తున్నామని ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ చేసేంతవరకు ఉద్యోగుల పోరాటం నిరంతరమని, ఎనిమిదవ వేతన కమిటీ ద్వారా ఉద్యోగులకు క్యాడర్ చేసి గ్రేడ్ పే పెంచాలని , నిత్యావసరాల ధరలను దృష్టిలో పెట్టుకొని కనీస వేతనాన్ని 18,000/- నుండి 45,000/- రూపాయలకు పెంచాలని ఎనిమిదవ వేతన కమిటీలో గ్రామీణ డాక్ సేవకులను తీసుకొని వారికి సివిల్ సర్వెంట్ హోద ను కల్పించి పెన్షన్, మెడికల్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది..అదే విధంగా పోస్ట్ ఆఫీస్ ఖాతాలకు సంబంధించి ఏటీఎం కార్డ్స్ ను ఐపిపిబి కి తరలించడానికి వ్యతిరేకిస్తున్నామని ఈ మధ్యకాలంలో చేపట్టినటువంటి ఎస్టాబ్లిష్మెంట్ రివ్యూ ద్వారా తపాలా శాఖలో పని చేస్తున్నటువంటి ఉద్యోగుల పైన తీవ్ర ఒత్తిడి నెలకొందని ఇలాంటి వ్యతిరేకమైనటువంటి మార్పుల ద్వారా డిపార్ట్మెంట్ కు తీవ్ర నష్టం చేకూరుతుందనీ తెలుపుతూ...ఈ వ్యతిరేక విధానాల ప్రశ్నించేటువంటి సంఘాలను గుర్తింపు రద్దు చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తు,రాంచి హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోస్టల్ జాయింట్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్ నాయకులు కామ్రేడ్ పి రవికుమార్, జై రజనీకాంత్, తిరుపతి నాయక్ ,ఏ అనిల్ కుమార్ ,రాజమౌళి ,ప్రవీణ్ , చంద్రమోహన్, వేణు ,సందీప్, శ్రీనివాస్, సమ్మురాజు, మీస తిరుమలేష్, ఎండి రఫీ, హరీష్ అనిల్ ,గౌరవ్ ,స్వామి, సతీష్, ఎర్ర రాజు ,అపూర్వ ,శివాజీ, రాజేష్, సాయి ,సత్యం రాము తదితరులు పాల్గొన్నారు.

# బాధిత జర్నలిస్టు రాజశేఖర్ కు పరామర్శ

### 10 వేలు సహాయం చేసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

*జమ్మికుంట, ఫిబ్రవరి14, ( ప్రజాజ్యోతి ):*



పెద్దపల్లి జిల్లాలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకుడు, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటి సభ్యుడు బందెల రాజశేఖర్ ను పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర నాయకులు పరామర్శించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు తదితరులు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండంలోని ఆయన స్వగ్రామం చిన్న రాతుపల్లికి వెళ్ళి రాజశేఖర్ ను పరామర్శించారు. ప్రమాదానికి గురైన రాజశేఖర్ కుడి కాలుకు బలమైన గాయం కావడంతో వైద్యులు శస్త్ర చికిత్స చేసి కుడి కాలును 70 శాతం తొలగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 15 సంవత్సరాలకు పైగా ప్రజాశక్తి, నవతెలంగాణ పత్రికల్లో పూర్తి కాలం రిపోర్టర్ గా పని చేసిన బందెల రాజశేఖర్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలును కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న రాజశేఖర్ ప్రస్తుతం పని చేయలేని స్థితిలో ఉన్నాడని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఆర్థికంగా ఆదుకోవాలని సోమయ్య కోరారు. ఈ సందర్భంగా పలువురు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు,కరీంనగర్ జిల్లా నాయకులు కలిసి ఇచ్చిన పదివేల రూపాయలను రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య బాధిత జర్నలిస్టు రాజశేఖర్ కు అందజేశారు.

# జర్నలిస్టుల సమస్యలను విస్మరించొద్దు...పరిష్కరించండి

### ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

*జమ్మికుంట, ఫిబ్రవరి14 ( ప్రజాజ్యోతి ):*



రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం విస్మరించొద్దని,సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయక తప్పదని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కులకు గడ్డు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముందని,ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. సమస్యలపై పోరాటాలు చేయడానికి ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో గానీ,దేశంలో గానీ జర్నలిస్టుల హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత టీ ఆర్ ఎస్,బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, వెంకట్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్ స్కీంతో పాటు జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకున్న రైల్వే రాయితీ పాస్ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం తీసేయడం అన్యాయమని, ఈ సౌకర్యాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు మాట్లాడుతూ, జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫెడరేషన్ పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య, సురేష్, సహాయ కార్యదర్శి కిరణ్, కొమ్ము గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్



*చొప్పదండి ,ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి ):*

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా చొప్పదండిలో కాంగ్రెస్ నాయకులు పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రముఖ విద్యావేత్త, ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్న నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగయ్య, ముద్దం తిరుపతి, మావురం రాములు, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా విశ్వేశ్వర స్వామి చిన్న రథోత్సవం

### కోలాటాలు, భజన నృత్యాలతో అలరింపు





*జమ్మికుంట, ఫిబ్రవరి14, ( ప్రజాజ్యోతి ):*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం 86వ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం జమ్మికుంట పురవీధుల మీదుగా స్వామివారి చిన్న రథోత్సవం ఘనంగా వైభోపేతంగా నిర్వహించారు.. కోలాటాలతో పాటు తపస్వి డాన్స్ అకాడమీ హుజురాబాద్ వారి ఆధ్వర్యంలో కూచిపూడి భరతనాట్య ప్రదర్శన ప్రత్యేకంగా అలరించారు... భవాని భజన మండలి, కోలాటాలు భక్తులను మంత్రముగ్ధలను చేశాయి.. భక్తి పాటల తో చిన్న పిల్లలు వేష దారణాల తో పట్టణ పురవీధుల మీదుగా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వారి చిన్న రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు మండల లేముల వేణుగోపాల శర్మ, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

*కొడిమ్యాల,ఫిబ్రవరి 14,(ప్రజాజ్యోతి ):*



గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం మల్యాల మండలం కొండగట్టులో చోటుచేసుకుంది.రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి వరంగల్ జిల్లాకు చెందిన శ్రవణ్ గా గుర్తించారు.కోరుట్ల నుండి వరంగల్ కు స్కూటీపై వెళ్తుండగా ప్రమాదం జరిగిందని,స్థానికులు గమనించి అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## నకిలీ ధ్రువపత్రాలతో భూమి విక్రయించిన 13 మంది పై కేసు నమోదు

### ముగ్గురిని అరెస్టు చేసిన వన్ టౌన్ పోలీసులు



**కరీంనగర్ క్రైం,ఫిబ్రవరి 14,ప్రజాజ్యోతి**

నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి భూమి విక్రయించిన 13 మందిపై కేసు నమోదు చేసినట్లు కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి కోటేశ్వర్ తెలిపారు,నిందితుల్లో ప్రధాన నిందితులు కరీంనగర్ మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన బల్మూరి రమణ రావు (50), కరీంనగర్ గణేష్ నగర్ కు చెందిన దాసరి సంజీవ రెడ్డి (38),దాసరి బుచ్చి మల్లా రెడ్డి (67)అనే ముగ్గురు నిందితులను శుక్రవారం అరెస్ట్ చేసి కరీంనగర్ కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించినట్లు సిఐ తెలిపారు,కరీంనగర్ కట్టరాంపూర్ కు చెందిన సర్వేనెంబర్ 954 లోబూరుగుపల్లి వెంకటేశ్వరరావు యొక్క 38గుంటల భూమిని కాజేయాలనే దురుద్దేశంతో 2014 సంవత్సరంలో నిందితులు బల్మూరి రమణారావు,దాసరి బుచ్చి మల్లారెడ్డి,మహమ్మద్ బషీర్ లు ఒక ముఠాగా ఏర్పడి పంతంగి రామచంద్రరావుకు అధిక డబ్బు ఆశచూపి విక్రయదారులుగా చేరి వారితో సహా మొత్తం పదిమందితో కుమ్మక్కయ్యారు,తప్పుడు పత్రాల ద్వారా ఒకే రోజున పలు భాగాలుగా విభజించుకొని వారి పదిమంది పేరిట తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు మొత్తం 13 మందిపై కేసు నమోదు చేశారు.

## విధులను బహిష్కరించిన న్యాయవాదులు



**మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి:**

రంగారెడ్డి జిల్లా కోర్టులో ఓ హత్యాయత్నం కేసులో నేరస్తుడు రంగారెడ్డి జిల్లా మహిళా న్యాయమూర్తి పై చెప్పు విసిరిన ఘటనపై శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించినట్లు పట్టణ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి తెలిపారు, కరణ్ సింగ్ అనే నిందితుడు ఓ వ్యక్తిపై తల్వార్ తో దాడి చేసి హత్య చేసేందుకు యత్నించిన ఘటనలు రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా 9వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి హరీష యావజీవ కారాగారశిక్ష విధించడం జరిగింది. మరో హత్య కేసులో పోలీసులు జైల్లో ఉన్నటువంటి కరణ్ సింగ్ నిందితున్ని కోర్టులో హాజరుపరచగా అకస్మాత్తుగా చెప్పు విసురగా ఆ చెప్పు జడ్జికి తగలకుండా పక్కనే పడిపోయింది వెంటనే నిందితుడు కోపంతో నాకే యావ జీవ కారాగార శిక్ష వేస్తారా అంటూ దుర్భాషలాడం మొదలుపెట్టాడు దాంతో మరో కేసులో మూడవ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఎదుట నిందితున్ని హాజరు పరచగా అతను అక్కడ న్యాయవాదులను కూడా దూషించడం జరిగింది, కరణ్ సింగ్ పై వెంటనే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని మెట్పల్లి న్యాయవాదుల సంఘం డిమాండ్ చేసింది. ఈ ఘటనను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించినట్లు తెలంగాణ ఫెడరేషన్ న్యాయవాదుల సంఘం అధికార ప్రతినిధి పుప్పాల లింబాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు గజ బీంకర్ వెంకటేష్, కే శ్రీనివాస్, వెంకటస్వామి, రాజ్ మహమ్మద్ ఓజ్జల శ్రీనివాస్, యుద్ధ వీర్, అలాల సత్యనారాయణ, పుప్పాల భానుమూర్తి, మధుసూదన్ రెడ్డి, శేఖర్, జగన్, సుధాకర్, గంగాధర్, రాజారెడ్డి శ్రీనివాస్, రామ్ రెడ్డి ప్రవీణ్, సుదర్శన్, నర్సా గౌడ్, అశోక్ మహిళా న్యాయవాదులు స్రవంతి, మానస, కావేరి, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్నూరి నరేందర్ రెడ్డి

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి ప్రతినిధి**





కోరుట్ల పట్టణ జివిస్ గార్డెన్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్నూరి నరేందర్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేశారు ఈసందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన పది నెలల లోపే 56 వేల ఉద్యోగాలను కల్పించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉందని ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు రావడం సంతోషమన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల లోపు కరీంనగర్లో ఇంజనీరింగ్ కాలేజ్ లా కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని రాబోయే నెల రోజుల్లోపు ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డిఏ లను విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు ప్రతిపక్షాలు నరేందర్ రెడ్డి పై అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని వాటిని తిప్పి కొట్టే విధంగా కృషి చేయాలన్నారు గత 24 సంవత్సరాలుగా 12,000 మంది పండిత ఉద్యోగులు ప్రమోషన్లు లేక ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రమోషన్లు కల్పించిందన్నారు గతంలో కరీంనగర్లో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కోచింగ్ కు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఉచిత సౌకర్యం ద్వారా కామారెడ్డి నిర్మల్ నుండి ఎంతోమంది మహిళలు వచ్చి ఉచిత కోచింగ్ లో సద్వినియోగం చేసుకున్నారన్నారు త్వరలోనే ప్రైవేటు పాఠశాలలకు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల అయ్యేవిధంగా కృషి చేస్తానన్నారు తాను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన వెంటనే లైబ్రరీలో డిజిటల్ విధానాన్ని అమలుపరుస్తూ మధ్యన భోజనాన్ని ఏర్పాటు చేస్తానన్నారు అంతేకాకుండా మహిళలకు యువకులకు వేరువేరుగా గదులు ఏర్పాటు చేస్తామన్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రభుత్వం కాబట్టి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని కావున రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కోరుట్ల నియోజకవర్గానికి అధికమైన నిధులు మంజూరు చేయించుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు కావున ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు గత ఉమ్మడి రాష్ట్రంలో ఆల్ ఫోర్స్ కళాశాల వల్ల తెలంగాణలో నారాయణ చైతన్య లాంటి కళాశాలలో రాకుండా నరేందర్ రెడ్డి అడ్డుకట్ట వేశారన్నారు నరేందర్ రెడ్డి పై సోషల్ మీడియాలో వస్తున్న కథనాలపై కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ సరైన సమాధానం చెప్పాలన్నారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 9వేల పట్టబద్రుల ఓట్లు ఉన్నాయని కావున కాంగ్రెస్ పార్టీ నేతలు ఐదు గురు సభ్యులుగా ఏర్పడి ప్రతి పట్టభద్రున్ని తట్టి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించే విధంగా కృషి చేయాలన్నారు గత 67 సంవత్సరాలు పాలించిన పాలకులు 67 లక్షల అప్పులు చేస్తే కల్వకుంట్ల కుటుంబం గడిచిన 10 సంవత్సరాలలో 7000 కోట్ల అప్పులు చేసిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు కృషి చేస్తుందన్నారు ఈకార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ముట్నూరి నరేందర్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం సోగ్రాభి సిపిఐ నాయకులు చెన్నా విశ్వనాథం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వివి ధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

- ★ ఘనంగా చక్రస్నానం
- ★ అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- ★ మహా ప్రసాదంగా అన్నదానం
- ★ పుల్వామా దాడుల్లో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులు

**జగిత్యాల ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి ).**







జగిత్యాల పట్టణంలోని పురానిపేట్ లో గల శ్రీ ఆంజనేయ శివపంచాయత్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో తేదీ 10-2-2025 నుండి 14-02-2025 వరకు ఐదు రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాల భాగంగా చివరి రోజు శుక్రవారంన జరిగిన వేడుకలలో స్వామివారికి సప్త నదుల నుండి అలాగే మహాకుంభమేళ నుండి తీసుకువచ్చిన గంగాజలాల తో సహస్ర కళాశాభిషేకములచే స్వామివారికి ఘనంగా చక్రస్నాన్ని భక్తుల మధ్య జరిపించినారు. ఫలాభిషేకం, పూలాభిషేకం తదుపరి పూర్ణాహుతి ధ్వజారోహణం గ్రామ బలి రుత్విక్ సన్మానం జరిపినారు. తదుపరి భక్తులచే స్వామివారికి చక్రస్నాన్ని చేపించినారు. ఈ ఐదు రోజుల కార్యక్రమాలు అన్నింటినీ ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహస్వామి ఉపాసకులు పూర్ణచంద్రచార్యులు,వేద పండితులచే ఘ నంగా నిర్వహించారు. పూజ అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు హారతితోపాటు దర్శనాన్ని, తీర్థ ప్రసాదాలు కల్పించారు. విచ్చేసినటు వంటి భక్తులకు ఒడి బియ్యాల తో చేసిన అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు ఐదు రోజులలో పాటు జరిగిన మహా కార్యక్రమాలకు విచ్చేసినటువంటి భక్తులకు ఆలయ కమిటీ, ఆలయ సేవకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యంగా 2019 సంవత్సరం లో పుల్వామా దాడులలో మరణించిన వీర జవాన్లకు రెండు నిమిషాలు మౌనం పా టించి నివాళులర్పించి పై కార్యక్రమాలు చేసినారు. మనకోసం వారి ప్రాణత్యాగాన్ని చేసిన వీర మరణం పొందిన జవానుల కుటుంబాలు ఆరోగ్యంగా చల్లగా ఉండాలని ఆ దేవ దేవుడు నరసింహ స్వామిని ప్రతి ఒక్కరు వేడుకున్నారు.

# జీవన్ రెడ్డి సేవలు వినియోగించుకోవడానికి అధిష్టానం సిద్ధం

**కార్యకర్తలు అధైర్య పడొద్దంటూ భరోసా**

**జీవన్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించింది**

**రాబోయే రోజుల్లో ముఖ్యమైన స్థానం లభిస్తుంది**

**జగిత్యాల సమావేశంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**

*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి:*





కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించిందని తన సేవలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో అవసరం ఉన్నాయని రాబోయే రోజుల్లో ముఖ్యమైన స్థానం లభిస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోకాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం జగిత్యాలలో కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ప్రభుత్వావిప్ లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి, పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాహుల్గాంధీ , సోనియా గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జీవన్ రెడ్డి రాజకీయ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రాధాన్యత కల్పించానున్నాని వెల్లడించారు. వచ్చే మార్చి నెలతో జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ పదవికాలం ముగుస్తున్న దృష్ట్యా ఆయన 40 ఏళ్ల ప్రజా జీవితాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం, అధిష్టానం ఆలోచిస్తుందని త్వరలో మంచి స్థానం ఇవ్వనుందని చెప్పారు. జగిత్యాల అంటే జీవన్ రెడ్డి అని, తెలంగాణ రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా జీవన్ రెడ్డికి మంచి పేరుందన్నారు. నన్ను రాజకీయాల్లో ప్రోత్సహించి దగ్గరుండి ఎమ్మెల్యే టిక్కెట్ ఇప్పించి ఈ స్థాయిలో కూర్చోబెట్టారని జీవన్ రెడ్డి తండ్రి లాంటివరని లక్ష్మణ్ కుమార్ కొనియాడారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో జీవన్ రెడ్డి సేవలు అవసరమని గుర్తించ్చిందని ,కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్య పడొద్దని లక్ష్మణ్ కుమార్ భరోసా కల్పించారు. దీంతో సమావేశంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జై జీవన్ అంటూ నినాదలు చేశారు.

# నేటితో పుల్వామా దాడికి ఐదేళ్లు.. ఉగ్ర ఘాతుకానికి 40 మంది సైనికులు బలైన రోజు

*రాయికల్, ఫెబ్రవరి 14,ప్రజాజ్యోతి*



ఆనాడు ఫెబ్రవరి 14 , 2019 రోజున మన భారతీయులకు జరిగిన సంఘటన ను ప్రతి సంవత్సరం మరణించిన వీర జవానులకు నివాళులు అర్పిస్తూ వారిని మళ్లీ గుర్తు చేసుకుంటున్నాము. జమ్మూ కశ్మీర్ లో సైనిక బలగాలే లక్ష్యంగా ఉగ్రమూకలు నిరంతరం దాడులకు పాల్పడుతుంటాయి. అయితే, ఏకంగా సైనిక వాహనశ్రేణినే టార్గెట్ చేస్తూ ఉగ్రవాదులు దాడికి పాల్పడి 40 మంది భారత సైనికులను పొట్టనబెట్టుకున్న ఘటన 2019 ఫిబ్రవరి 14న చోటుచేసుకుంది. పాక్ ఉగ్రవాదులు దుశ్చర్యకు సైనికులు బలయ్యారు. ఓ మలుపు వద్ద పేలుడు పదార్థాలతో కూడిన వాహనంతో వేగంగా కాన్వాయ్ లోకి ప్రవేశించిన ఫిదాయి.. తనను తాను పేల్చుకుని దారునికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో యావత్ దేశం శోకంలో మునిగిపోయింది. రాయికల్ మండల్ , అల్లీపూర్ గ్రామంలో " Healing Hearts " ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీర జవానులకు నివాళులు అర్పించారు.అల్లీపూర్ గ్రామ యువ త ఏకమై.. ఆనాడు జవానులు చేసిన త్యాగాన్ని గుర్తు చేస్తూ వారికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. గ్రామ యువత మాట్లాడుతూ ..మన భారత దేశంలో మన జవానులు చేసినంత సేవ మరొకరు చేయరు .. వారి త్యాగాలకు సలాం అంటూ నేటి యువత కు జవానుల కృషి గూర్చి అవగాహన కల్పించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో అల్లీపూర్ గ్రామ యువత మరియు " Healing Hearts " ఫౌండేషన్ యువకులు పాల్గొన్నారు.

# ఖనిలో బిసి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

**42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి**

**ప్రత్యేక ఓబిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని తీర్మాణం**

*గోదావరిఖని , ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి )*

రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశానికి కుమ్మరి సంఘం నాయకులు ఇజ్జగిరి భూమయ్య,మేదరి సంఘం నాయకులు రెడ్డి భాస్కర్ పిల్లి రమేష్,రజక సంఘం నాయకులు కనకరాజు,ముదిరాజ్ సంఘం నాయకులు సదానందం ప్రశాంత్, పద్మశాలి సంఘం నాయకులు గుడెల్లి రాంచెందర్,అరే కటిక కిరన్ జీ,క్రిస్టియన్ నాయకులు దివాకర్,గౌడ సంఘం నాయకులు మహేందర్,కుర్మ సంఘం నాయకులు సారన్న,కోమురయ్య,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మందల వెంకటేష్,పోశం,పెరుక సంఘం నాయకులు దండె మల్లేష్,విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు ఏలేశ్వరం వెంకటేష్,రాజన్నల సంఘ నాయకులు జక్కుల తిరుపతి,గాండ్ల సంఘ నాయకులు ఉమాశంకర్ హాజరై ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేపై చర్చించారు.అనంతరం పలు తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బిసిలను అనుగదొక్కేందుకే కులగణన పేరుతో సర్వే చేపట్టిందని, ఈ సర్వేలో 5న్నరశాతం బిసిల జనాభా ను తగ్గించి 22లక్షల మంది లేనట్టుగా చూపెడుతుందని ఆక్షేపించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వ కులగణన అంతా తప్పుల తడకని అని మండిపడ్డారు. బిసిలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని మాజీ ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కాంగ్రెస్ పాలనలో బిసిలకు అన్యాయం జరిగిందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం బిసిలను ఉన్నతంగా తీర్చిద్దాలన్న లక్ష్యంతో పని చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన పై బిసిలను వ్యతికేత రావడంతో ప్రభుత్వం మళ్లి కుల గణన చేపట్టనుందన్నారు. బి.సిలకు 42 శాతం విద్య ఉద్యోగ రాజకీయాల్లో అమలు చేయాలని,బ్యాంకు లోన్లు సబ్సిడీ లు అధాయపన్ను మినహాయింపు చేయాలని,కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక ఓ బి సి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని,కార్యనిర్వాహక,న్యాయశాఖల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని,రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాయకులు గోపు అయులయ్య యాదవ్ రాజయ్య,బోడ్డుపల్లి శ్రీనివాస్,అచ్చే వేణు,నూతి తిరుపతి,ఎన్.మారుతి,సట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.



# కోరుట్ల కోర్టులో న్యాయవాదుల విధుల బహిష్కరణ



*కోరుట్ల,ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి ప్రతినిధి*

రంగారెడ్డి జిల్లా కోర్టు 9వ మెట్రోపాలిటన్ జిల్లా జడ్జిపై నేరస్థుడు దాడికి పాల్పడిన సంఘటనను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త న్యాయవాదుల విధుల బహిష్కరణ చేయాలనే పిలుపు మేరకు శుక్రవారం కోరుట్ల కోర్టులో బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్, కోశాధికారి చిలువేరి రాజశేఖర్, సురేష్, రఘు, సత్యం, శ్రీనివాస్,గంగాధర్,అమరెందర్ రావు, నరేందర్, గణేష్, ప్రేమ్, వివేక్, నవీన్, రమేష్, విజయ్ సాయి, అల్లె రాము, ఉమా,దీప న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రం కొరకు సుష్మ స్వరాజ్ సహాయ సహకారాలు తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు



*ధర్మపురి (ఫిబ్రవరి 14)ప్రజా జ్యోతి:*

కీ శే బిజెపి జాతీయ నాయకురాలు మాజీ విదేశాంగ శాఖ మంత్రి, తెలంగాణ చిన్నమ్మగా పిలుచుకునే సుష్మ స్వరాజ్ జయంతి సందర్భంగా శుక్రవారం రోజు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు గాజుభాస్కర్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు సుష్మ స్వరాజ్ వారి సహాయ సహకారాలు తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు తెలంగాణ చిన్నమ్మగా పిలుచుకున్న సుష్మ స్వరాజ్ పార్లమెంటులో తెలంగాణ కోసం తెలంగాణ బిల్లు పాస్ విషయంలో తెలంగాణ రాష్ట్రం కోసం చాలా కృషి,ప్రయత్నం చేశారు. అలాగే తెలంగాణ పార్లమెంటు బిల్లు సమయంలో అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న కేంద్రంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వండి లేదా మా బిజెపి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో పై ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రతిపాదిస్తామని గట్టిగా గలం విప్పడం జరిగింది అలాగే తెలంగాణ అమరవీరులను వారి కుటుంబాలను గురించి ఆలోచించి తెలంగాణ కోసం బలిదానాలు వద్దు ప్రత్యేక తెలంగాణ చూడటానికి కోసం బ్రతకండి, బ్రతకండి అని యావత్ తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చిన మహోనీయురాలు, కాంగ్రెస్ వారు తెలంగాణ సోనియమ్మ వాళ్లనే వచ్చిందని టిఆర్ఎస్ వారు కేసీఆర్ వల్లనే వచ్చిందని అనుకుంటున్నారు కానీ తెలంగాణ ప్రజలు మాత్రం బిజెపి నాయకురాలు సుష్మ స్వరాజ్ మద్దతు వల్లే మనకు తెలంగాణకు వచ్చింది అని ఇప్పటికీ గుర్తుచేసుకుంటూ ఉన్నారు.సుష్మ స్వరాజ్ కి యావత్ తెలంగాణ ప్రజలు రుణపడి ఉన్నారు.ఇలా వారి సేవలు గురించి గుర్తు చేసుకుంటూ మాట్లాడం జరిగింది.ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్,అసెంబ్లీ కో కన్వీనర్ బండారి లక్ష్మణ్,ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, బెజ్జరపు లవన్,సంఘీ మాధవ్, తిరుమందాస్ సత్యనారాయణ,మండలోజి సూరజ్, అప్ప మల్లేష్,బాకీ అనిల్, సోమిశెట్టి శివ సాయి,వెలుగందుల ప్రణీత్, అయ్యోరి సత్యనారాయణ, సుంకు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.